15 నుంచి ఒక్కపూట బడులు

తిరుపతి టౌన్ : రాష్ట్రంలోని సర్కార్, ప్రైవేట్ స్కూళ్లలో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభం కానున్నాయి. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ క్లాసులు జరగనున్నాయి. ఏప్రిల్ 24 ఈ ఏడాది విద్యా సంవత్సరం చివరి రోజు. ఏప్రిల్ 25 నుంచి జూన్ 11 వరకూ వేసవి సెలవులుగా ప్రకటించారు. పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో వారికి స్పెషల్ క్లాసులు పెట్టుకునేందుకు అవకాశం ఉంది. అకడమిక్ ఇయర్ గైడ్‌లైన్స్ ప్రకారమే ముందుకు పోతున్నామని విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు. ఏప్రిల్ 10-17 వరకూ ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు స్టూడెంట్లకు సమ్మేటివ్ అసెస్మెంట్ -2 పరీక్షలు ఉంటాయి.

ఉద్యోగ, ఉపాధ్యాయులను వేధించొద్దు..!

శ్రీకాళహస్తిలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ ధర్నా

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

ఉద్యోగ ఉపాధ్యాయులను వేధించడం మానుకుని, సిపిఎస్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ గురువారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే సమస్యలు పరిష్కారం అవుతాయని, సిపిఎస్ రద్దు చేస్తారని ఆశతో గత ఎన్నికల్లో వైసీపీకి ప్రభుత్వ ఉద్యోగులు అండగా నిలబడ్డారన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులపై నిర్బంధానికి పాల్పడటాన్ని తప్పు పట్టారు. ప్రతినెల ఒకటో తేదీ నాటికి జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం దిగజారిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై రాజకీయ పెత్తనం ఎక్కువైందని, టీచర్ల పట్ల చాలా దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. తక్షణమే ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులపై వేధింపులు మానుకోవాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ టీచర్స్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యోగులు ప్రచారంలో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పడం అన్యాయమన్నారు. వాలంటీర్లు ప్రభుత్వం నుండి జీతం తీసుకున్నపుడు వాళ్ళను ఎందుకు ఎన్నికల ప్రచారానికి వాడుకుంటున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వంద వాసి నాగరాజు, సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఏ.రామానాయుడు, సీపీఐ నగర కార్యదర్శి జే. విశ్వనాథ, సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు చిన్నం పెంచులయ్య, సిపిఎం నాయకులు కందారపు మురళి, టి.సుబ్రమణ్యం, ఎస్.జయజంద్ర, మాధవ్, జీ. బాల సుబ్రమణ్యం, పి.సాయి లక్ష్మి, ఆర్.లక్ష్మి, పి.హేమలత, పి.బుజ్జి, కే.వేణు, ఎం.నరేంద్ర, పి.చిన్న, పి.ముని రాజ, పి.రమేష్, టి.మురళి, ఏ.రాధాకష్ణ.రవి, కే.సుమన్, సీపీఐ నాయకులు సర్దార్ శివ, కే.వై రాజ, నాగ రాజు, ఆటో శివ, నదియా, మంజుల పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా జరపాలని కలెక్టర్‌కు వినతి

నకిలీ ఓట్ల పేరుతో తిరుపతి నగరంలో సాగుతున్న అక్రమాలను నిలువరించడానికి జిల్లా యంత్రాంగం పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.హరినాధరెడ్డిలు విజ్ఞప్తి చేశారు. గురువారం మధ్యాహ్నం ఉభయ కమ్యూనిస్టు పార్టీల జిల్లా నేతలతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. తిరుపతి నగరంలోని పోలీసు అధికారులు వైసిపి నేతలకు తొత్తులుగా మారారని, తప్పులను ప్రశ్నించే శక్తి వీరికి లేదన్నారు. గత అనుభవాల దృష్ట్యా తిరుపతి పోలీసులకు పోలింగ్ రోజున విధులకు కేటాయించొద్దని విజ్ఞప్తి చేశారు. ఘర్షణను నివారించలేని స్థితిలో తిరుపతి పోలీసులు ఉన్నారన్నారు. అధికార పార్టీకి అనుయాయులుగా వ్యవహరిస్తున్న వీరి తీరు ఇబ్బందులు కలిగిస్తాయన్నారు. నిజమైన ఓటర్లు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేసే వాతావరణాన్ని తిరుపతిలో తీసుకురావాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు, కందారపు మురళి, జి.బాలసుబ్రమణ్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఎ.రామానాయుడు, విశ్వనాథ్ ఉన్నారు.

అధికార గర్వాన్ని ఓడించండి : సిపిఎం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఈనెల 13వ తేదీన జరగనున్న తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ(పట్టభద్రులు, ఉపాధ్యాయులు) ఎన్నికల్లో అధికార పార్టీ గర్వాన్ని ఓడించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మేధావులకు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ సంఘాల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గద్దెనెక్కాక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయని వాపోయారు. తరగతి గదుల్లో విద్యావంతులను తయారు చేయాల్సిన అధ్యాపకులపై యాప్ లు బోధనేతర పనులతో కక్ష సాధింపులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం నూతన పిఆర్సి ని అమలు చేయకపోవడం కారణంగా ఒక్క ఉపాధ్యాయుడు రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షలు నష్టపోతున్నాడని మండిపడ్డారు. ఏటా జాబ్ క్యాలెండర్ లేకపోవడం వలన ఎంతోమంది యువత వలస కార్మికులకు మారిపోతున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతను, ఉపాధ్యాయులను ఇన్ని రకాలుగా వంచించినా జగన్ ప్రభుత్వం తగుదునమ్మా అంటూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడుక్కోవడం విడ్డూరంగా ఉందన్నారు. దొంగ ఓట్లు, డబ్బు, దౌర్జన్యాలతో గెలిచేందుకు అధికార పార్టీ వ్యూహరచన చేస్తోందనీ, మేధావి వర్గం ఓటర్లు ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

మణి @ 11 మంది తండ్రులు
పట్టభద్రుల ఓటర్ల జాబితాలో లీలలు
సిపిఎం, సిపిఐ పరిశీలనలో వెలుగులోకి...

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



ఒక కాపురం ఉండే ఇంట్లో పది ఓట్లు సృష్టించడం, ఓ మహిళ పేరుతో భర్తల పేర్లు మార్చి 18 ఓట్లు ఏమార్చడం, అసలు సంబంధమే లేనివారి పేర్లతో అడ్రస్సులు సృష్టించడం అధికార పార్టీ అధికార దాహానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. మార్చి 13న జరగనున్న ఎంఎల్‌సి పట్టభద్రుల ఓటర్ల జాబితాను పరిశీలిస్తే పెద్దసంఖ్యలో దొంగ ఓట్లను అధికార పార్టీ చేర్పించి సంబంధీకులను అవమానాలకు గురిచేస్తోంది. ఓ మహిళకు 18 మంది భర్తలు ఉండటం, ఒకతనికి 11 మంది తండ్రులు ఉండటం హేళనకు గురిచేసే మానవీయ సంబంధాలు. జిల్లావ్యాప్తంగా పరిశీలిస్తే ఇలాంటి ఘోరాలు ఇంకెన్నో.. ప్రభుత్వం ఓటర్ల జాబితాను ప్రకటించినప్పటికీ సిపిఎం, సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున క్షేత్రస్థాయిలో పరిశీలించగా చాలా విషయాలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఒకే మనిషి పేరుతో తండ్రుల పేర్లు మార్చి 11 ఓట్లు సృష్టించారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇంతటి అప్రజాస్వామిక చర్యలు ఉంటాయా? అన్న అనుమానం కలుగుతున్నదని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. తిరుపతి నగరంలోని 221 వ పోలింగ్ బూత్ పరిధిలో కేబిలేఔట్ నందు 6-19-57-354 ఇంటి నెంబరుతో 11 ఓట్లు ఒకే వ్యక్తి పేరుతో నమోదై ఉన్నాయని తెలిపారు. 760, 763, 765, 766, 768, 769, 770, 772, 773, 775, 778 సీరియల్ నంబర్లలో ఎ. మణి పేరుతో ఓటరుగా 11 సార్లు నమోదు కావడమే కాకుండా, ఒక్కో నంబరు దగ్గర మణికి తండ్రి పేర్లు 11 రకాలుగా పేర్కొన్నారని తెలిపారు. అధికార పార్టీ బోగస్ చర్యలకు ఇంతకంటే నిదర్శనం అవసరమా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీలుగా అధికార పార్టీ నాయకులు తప్పుడు మార్గంలో గెలవాలనుకుంటున్న వైనాన్ని పట్టభద్రులు, ఉపాధ్యాయులు అర్థం చేసుకుని వైసీపీకి గుణపాఠం నేర్పించాలని పేర్కొన్నారు.

నేరస్తులకు ఓటేయొద్దు : మిరియం వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - గూడూరు, పుత్తూరు టౌన్

అవినీతిపరులు, క్రిమినల్స్ ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీచేయడం దురదృష్టకరమని సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. ఉద్యోగ కార్మిక కర్షక సమస్యలపై గళమెత్తే పీడీఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గూడూరు మున్సిపల్ పరిధిలోని చెన్నూరు గ్రామంలో గురువారం ప్రచారం నిర్వహించారు. పీడీఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థులైన మీగడ వెంకటేశ్వరరెడ్డిని, ఉపాధ్యాయ అభ్యర్థి పొక్కిరెడ్డి బాబురెడ్డిని గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయ, పట్టభద్ర ఎంఎల్‌సిలుగా ఎపుడూ పీడీఎఫ్ అభ్యర్థులే గెలుపొందుతున్నారని, ఈసారీ ఖచ్చితంగా వారినే గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ నాయకులు జోగి శివకుమార్, గుర్రం రమణయ్య, ఆర్.శ్రీనివాసులు, బివి రమణయ్య, అడపాల ప్రసాద్, ఎస్.సురేష్, పి.మణి పాల్గొన్నారు. పుత్తూరులో సిఐటియు నాయకులు వై.నందయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కోటలో సిపిఎం, సిఐటియు నాయకులు ఎం.హరినాథ్, రమణయ్య ఆధ్వర్యంలో మద్దాలి, కేశవరం, చిట్టెడు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. నిరంతరం సమస్యలపై పోరాడే ఉద్యమ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం, సిపిఐ రాష్ట్ర, జిల్లా నేతలు

దొంగ ఓటర్లను జైలుకు పంపుతాం : కలెక్టర్

దొంగ ఓటర్ల విషయంలో కఠినంగా వ్యవహరించి, జైలుకు పంపుతామని, పోలింగ్ బూత్‌స్థాయి అధికారులు తప్పులకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి హామీ ఇచ్చారు.

పిఒలకు రెండో విడత శిక్షణ కార్యక్రమం

పిఒలకు 12 నుంచే కౌంట్‌డౌన్ : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎంఎల్‌సి ఎన్నికలు 13వ తేదీ జరగనున్న నేపథ్యంలో పిఒలు, ఎపిఒలు, ఒపిఒలు 12న ఉదయం 8 గంటలకల్లా డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌కు హాజరుకావాలని ఆర్‌డిఒ కనక నరసారెడ్డి ఆదేశించారు. తిరుపతి డివిజన్ పోలింగ్ కేంద్రాలకు సంబంధించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో తిరుపతి డివిజన్ కేంద్రాలకు సంబంధించి ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్‌సిబ్బందికి రిటైర్ జేసీ చంద్రమౌళి, తిరుపతి ఆర్‌డిఒ రెండో శిక్షణ ఇచ్చారు.

ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

తిరుపతి జిల్లాలో ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎం.ఎల్.సి. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపడుతున్నామని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి వివరించారు. గురువారం మధ్యాహ్నం అమరావతి నుండి ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఎన్నికలు జరుగుతున్న అన్ని జిల్లాల కలెక్టర్లతో, ఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికలు నిర్వహిస్తున్న జిల్లాలలో పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ల వివరాలు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూములకు తరలింపు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, రవాణా ఏర్పాట్లు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ, వెబ్ కాస్టింగ్ వంటి వాటిపై సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా ఎన్నికల అధికారి కె. వెంకట రమణారెడ్డి, సహాయ రిటర్నింగ్ అధికారి, డి ఆర్ ఓ శ్రీనివాస రావు తో కలిసి హాజరయ్యారు .జిల్లా కలెక్టర్ వివరిస్తూ పోలింగ్ మెటీరియల్ , బ్యాలెట్ బాక్సులు సిద్ధంచేసి జిల్లాలో నాలుగు డివిజన్ కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 1 న మొదటి శిక్షణ, నేడు 9 న రెండవ శిక్షణ పూర్తిచేసామని , ఈ నెల 12 న పోలింగ్ సామాగ్రి తరలింపు రోజు మరోమారు శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. పట్టభద్రుల , ఉపాధ్యాయ ఎన్నికల పరిశీలకులు కలిసి ఈ నెల 7 న మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చి సందేహాలను నివత్తి చేసినట్లు వివరించారు. గత ఎన్నికల మేరకు గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ వీడియో కవరేజ్ , అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు 86937 మందికి గానూ 99.19 , ఉపాధ్యాయ ఓటర్లు 6130 ఓటర్లకు గానూ 98.54 శాతం ఓటరు స్లిప్స్ పంపిణీ జరిగిందని వివరించారు. అనంతరం చిత్తూరు లో ఏర్పాటు చేసిన ప్రధాన స్ట్రాంగ్ రూమ్ లకు బాధ్యతాయుతమైన అధికారుల పర్యవేక్షణలో తరలించనున్నామని వివరించారు. బందోబస్తు ఏర్పాట్లు పూర్తయిందని వివరించారు.

ప్రపంచంలో అతిపెద్ద మహిళా సంస్థ 'శ్రీజ'

ప్రజాశక్తి-తిరుపతి సిటి

ఆర్థిక స్వేచ్ఛ, సాధికారిత యొక్క అసలైన స్ఫూర్తిని చాటుతూ ప్రపంచంలో అతిపెద్ద మహిళా నిర్మిత యాజమాన్య సంస్థగా శ్రీజ నిలిచిందని శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటీవ్ జయతీర్థచారి తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో ఘనంగా నిర్వహించామని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో వేలాది మంది నూతన సభ్యులను చేర్చుకోనున్నట్లు వెల్లడించారు. ఆ సంస్థ చైర్‌పర్సన్ కె.శ్రీదేవి మాట్లాడుతూ తమ సభ్యుల సంఖ్యను రాబోయే ఏడాదికి 1.5 లక్షలకు చేర్చనున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాంతంలో ప్రజలకు అత్యుత్తమ నాణ్యత కలిగిన పాలను అందించేందుకు తమ మహిళా సభ్యులు కట్టుబడి ఉన్నారన్నారు. గ్రామాల నుంచి స్టార్టప్స్‌ను అభివృద్ధి చేయడమనేది మహిళా శక్తికి అసలైన నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడులో 11 జిల్లాలో విస్తరించి ఉందని, ప్రతి రోజు 5.5 లక్షల లీటర్ల పాలను సేకరిస్తుందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 900 కోట్ల రూపాయలు మార్కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నామన్నారు. అనంతరం అత్యున్నత ప్రదర్శన కనబరిచిన మహిళలను జిల్లాలతో పలు బల్క్‌మిల్క్ కూలింగ్ కేంద్రాల వద్ద సత్కరించారు.

అంకురాలో 'లైఫేన్సింగ్' విజయవంతం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతి అంకురా హాస్పిటల్‌లో నలుగురు ప్రీమెచూర్ రెసిర్పేటరీ డిస్ట్రెస్ సింద్రోమ్ బేబీలకు లైఫేన్సింగ్ విధానాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు వంశీకృష్ణ తెలిపారు. స్థానిక రేణిగుంట రోడ్డులోని అంకురా ఆసుపత్రి వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడుకు చెందిన దంపతులకు పెళ్లై 14 సంవత్సరాల తర్వాత పిల్లల కోసం తమను సంప్రదించారని, ఆ మహిళకు గత ఏడాది మే నెలలో గర్భం నిర్ధారణ అయిందన్నారు. ఆమెకు హైపర్‌టెన్షన్, ఆస్తమా వంటి ఇబ్బందులు ఉండడంతో విధిలేని పరిస్థితుల్లో 7వ నెలలోనే సిజేరియన్ చేసి కవలపిల్లలను తీశామన్నారు. అదే రోజు మరో ఇద్దరు పిల్లలను ఏడో నెలలలోనే కాన్పు చేయాల్సి వచ్చిందని తెలిపారు. సాధారణంగా 9 నెలల పాటు శిశువు గర్భంలో ఉండటం వల్ల అన్ని సక్రమంగా ఎదుగుతాయన్నారు. కానీ నెలలు తక్కువగా పుట్టిన ఆ పిల్లలకు ఊపిరితత్తులు పూర్తిస్థాయిలో ఏర్పడలేదన్నారు. ఊపిరితిత్తులు పనిచేయడానికి సిద్ధంగా లేనందువల్ల పిల్లలందరూ తీవ్రమైన శ్వాసకోశ బాధ సింద్రోమోతో జన్మించారని వెల్లడించారు. పిల్లలకు తీవ్రమైన ఇన్‌పెక్షన్‌తో బాధపడుతూ ఉష్ణోగ్రత అస్థిరతను కల్గి ఉన్నారన్నారు. ప్రీమెచూరిటీ కారణంగా శరీర ఉష్ణోగ్రతలో సమతుల్యతను కొనసాగించలేకపోయారు. ఇన్‌ఫెక్షన్ చికిత్స కోసం నిపుణులైన వైద్యుల మార్గదర్శకత్వంలో యాంటీ బయాటిక్స్ ఇచ్చామన్నారు. శ్వాసకోశ అవసరాలకు సిపిఏపి ఉపయోగించామన్నారు. నిరంతరం వైద్యులు, వైద్య సిబ్బంది అబ్జర్వేషన్‌లో రెండు నెలల్లోనే పిల్లలు ఆరోగ్యవంతంగా మారారన్నారు. సాధారణంగా 3, 4 నెలలు సమయం పడుతుందని, అంకురాలో ఉన్న అత్యాధునిక వైద్య పరికరాలతో, అంకితభావం గల వైద్య సిబ్బందితో రెండు నెలల్లోనే సాధ్యమైందన్నారు. పిల్లలకు ప్రత్యేకంగా అత్యాధునిక వైద్యపరికరాలతో ఎన్ఐసియు ఉన్న ఏకైక ఆసుపత్రి అంకురా మాత్రమేనని తెలిపారు.

14న నులిపురుగుల నివారణ దినం

తిరుపతి టౌన్ : జాతీయ నులిపురుగుల నిర్మూలనా దినాన్ని మార్చి 14న నిర్వహించనున్నామని, సంవత్సరం నుంచి 19 సంవత్సరాల పిల్లందరికీ అల్బెండజోల్ 400 ఎంజి మాత్రలు పంపిణీ చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా నులిపురుగుల నివారణ సమన్వయ సమావేశంలో అల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, ఉన్నత విద్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలకు మార్చి 10 నుంచి పంపిణీ చేయాలన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ నుంచి సంబంధిత వైద్యాధికారులకు, ఎఎన్‌ఎంలకు వారికి అవసరమైన మందుల వివరాలను సత్వరమే అందజేయాలన్నారు. పిల్లల్లో ఏమైనా రియాక్షన్ ఉంటే వారిని సత్వరమే దగ్గరలోని ఆస్పత్రిలో చికిత్సకు తీసుకెళ్లేలా 104, 108 వాహనాలను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, డిఆర్‌డిఎ పీడీ జ్యోతి, డిఎల్‌డిఒ సుశీలదేవి పాల్గొన్నారు.

క్యాన్సర్ ఆస్పత్రిని త్వరగా నిర్మించాలి

ప్రజాశక్తి-తిరుపతి సిటి

స్విమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న శ్రీబాలాజీ ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డే క్యాన్సర్ రీసెర్చ్‌కి సంబంధించిన భవనాల నిర్మాణం, డిజైన్లు, వైద్య పరికరాలు, సిబ్బంది సమీకరణ వంటి పనులన్నీ నిర్ణీత సమాయానికి పూర్తి చేయాలని టిటిడి జేఈవో సదా భార్గవి సూచించారు. క్యాన్సర్ ఆసుపత్రి పనుల పురోగతిపై శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రతి పనికి నిర్ణీత కాల వ్యవధి పెట్టుకుని ఆలోగా పనులు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో స్విమ్స్ డైరెక్టరు డాక్టరు బి.వెంగమ్మ, క్యాన్సర్ ఇన్స్‌ట్యూట్ ప్రత్యేకాధికారి డాక్టరు జయచంద్రారెడ్డి, టిటిడి ఈఈ కృష్ణారెడ్డి, ఎ ఒపిఎంఐడిసి ఈఈ ధనంజయరెడ్డి, స్కైడోమ్ సంస్థ ప్రతినిధి సుశీలతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

పశుభ్రా(క్రాం)ంతి..!
నాలుగేళ్లుగా నిధులు నిల్
జీవనాధారం కోల్పోతున్న పశుపోషకులు

ప్రజాశక్తి - బాలాయపల్లి

రాష్ట్రంలో పాడిపరిశ్రమను ప్రోత్సహించి, పశుపోషకులకు జీవనాధారం కల్పించేందుకు తీసుకొచ్చిన పశుక్రాంతి పథకం నిధుల లేమితో భ్రాంతిగా మారింది.. డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పశుక్రాంతి పథకాన్ని ప్రవేశపెట్టారు. తక్కువ పాడి ఉత్పత్తినిచ్చే దేశవాళి పశువులకు బదులుగా అధిక పాల దిగుబడి ఇచ్చే మేలుజాతి పశువులను ప్రోత్సహించడం ఈ పథకం ఉద్దేశ్యం. ఈ పథకం ద్వారా గుజరాత్, పంజాబ్, హర్యానా, తమిళనాడు రాష్ట్రాల నుంచి ముర్రాతి గేదెలను కొనుగోలు చేసి రైతులకు ఇచ్చేవారు. ప్రస్తుతం ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించకపోవడం గమనార్హం.



పశుక్రాంతి ప్రయోజనాలు

పశుక్రాంతి పథకం కింద 30 శాతం రాయితీపై మండలానికి 20 యూనిట్ల చొప్పున కేటాయించేవారు. ఒక్కో యూనిట్ రూ.75వేలు కాగా రైతు వాటా కింద రూ.25వేలు, మరో రూ.25వేలు బ్యాంక్ రుణం, రూ.25వేలు రాయితీ అందించేది. ఎవరైనా రైతులు తమ వాటా చెల్లించకపోతే బ్యాంకు ద్వారా రుణ సదుపాయం కల్పించేవారు. అనంతరం రైతులు పాడి ఉత్పత్తి ద్వారా వచ్చిన ఆదాయంతో బ్యాంకుల్లో రుణాలు తీసుకుని కుటుంబ జీవనానికి ఇబ్బంది లేకుండా జీవనోపాధి లభించేది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం తరువాత టిడిపి అధికారంలోకి రావడంతో ఈ పథకాన్ని పక్కన పెట్టింది. పేద రైతులకు ఉపయోగపడే పథకాన్ని ఎత్తివేయడం ఏంటని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమారుడు జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా పథకాన్ని పునరుద్ధరించకపోవడం గమనార్హం.

మండలం.	గేదెలు సంఖ్య (వేలు)
వెంకటగిరి	1,698
బాలాయపల్లి	1,078
సైదాపురం	1,521
డక్కిలి	1,300
రాపూరు	1,423
కలువాయి	1,211

జీవనాధారం కోల్పోయాం : కోటేశ్వరరావు, పోలయ్య, బాలాయపల్లి

పాడిపైనే ఆధార పడి జీవిస్తున్నాం. పశుక్రాంతి పథకం పేద పాడి రైతులకు జీవనాధారంగా ఉండేది. ఈ పథకాన్ని ఎత్తేయడంతో కరువుతో అల్లాడుతున్నాం. పశు క్రాంతి పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టి పాడి రైతులను ఆదుకోవాలి.

పాడి రైతులకు ఉపయోగం : మునెమ్మ, అంబలపూడి గిరిజనకాలనీ

పేద పాడి రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేది. నాలుగేళ్ల నుంచి పథకం ఊసేలేదు. పశువులకు మేత లేక పోషించలేక కబేళాలకు అమ్ముకోవాల్సి వస్తోంది

ఎన్‌బీకేఆర్ఐఎస్టీలో ఇన్ఫోరియం సదస్సు

ప్రజాశక్తి -కోట: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సుకు సంబంధించిన ఇన్ఫోరియం 2023 గోడ పత్రికను గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ మార్చి 17వ తేదీన నూతనంగా నిర్వహించనున్నామని.. పలు రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొని ఆధునిక సాంకేతిక అంశాలను ప్రదర్శించి చర్చిస్తారని.. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐటీ అండ్ ఏఐడ్ అండ్ డీఎస్ ఇన్‌ఛార్జి హెడ్‌టీవీ మహేంద్ర మాట్లాడుతూ సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు చేపట్టాలని సూచించారు. కన్వీనర్ శివారెడ్డి, కోఆర్డినేటర్లు రెడ్డియ్య, యశ్వంత్, రామ్‌ప్రకాష్ పాల్గొన్నారు.

గ్రామదేవత పోలేరమ్మ జాతరకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ జాతరకు ఏర్పాట్లు చేపడుతున్నారు. ఈక్రమంలో ఆనవాయితీ ప్రకారం విన్నమాల గ్రామానికి చెందిన పెద్దకాపు అరవ భూమి శ్రీనివాసులురెడ్డికి పోలేరమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ గంధవల్లి సిద్ధయ్య ఆధ్వర్యంలో గురువారం కమిటీ సభ్యులు కలిసి ఆనవాయితీ ప్రకారం ఆయన ఇంటికి వెళ్లి తాంబూలం అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు నల్లబోతుల రామారావు, హరి, కుబేరు మణి, గందవల్లి భరత్, రాయపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి-కోట: విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మార్చి మొదటి వారంలో జరిగిన అంతర కళాశాల క్రీడా పోటీల్లో జేఎన్‌టీయూ ఏ స్థాయిలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి అభినందించారు. అలాగే కళాశాలకు కావాల్సిన క్రీడా అధునాతమైన వసతులు కల్పిస్తామని తెలిపారు. క్రీడలతో మానసిక, భౌతిక, శారీరక వికాసాలు అభివద్ధి చెందుతాయని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాల్లో మెరుగైన ఫలితాలు సాధించడం సంతోషదాయకంగా ఉందన్నారు. వ్యాయామ విద్యా విభాగపు అధ్యాపకుల కృషిని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభినందించారు.

ఫిజియోథెరపీ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: కార్వేటినగరం రోడ్డులోని విష్ణుమహల్ సమీపంలో గీతా ఫిజియోథెరపీ కేంద్రాన్ని గురువారం ఆధ్యాత్మిక గురువు బాలకష్ణ, వేద వ్యాస విద్యానికేతన్ కరస్పాండెంట్ మంజుల, బాలసరస్వతి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గీతా, డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పుత్తూరులో తొలిసారిగా లేజర్ పీఈఎంఈ, సీపీఎం వంటి అత్యాధునిక పరికరాలతో ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభించామన్నారు. ప్రారంభం సందర్భంగా రెండు రోజులు చికిత్స పూర్తిగా ఉచితమన్నారు. అనంతరం మొదటి నెలలో 30 శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెక్-అరేన 2కే23 పోస్టర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏప్రిల్ 3, 4వ తేదీలలో మెక్-అరేన 2కే23 పేరుతో జాతీయస్థాయి సాంకేతిక్ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ మలికార్జున వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలోని సజనాత్మకత, వినూత్న ఆలోచనలకు ఓ రూపాన్ని అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థుల వినూత్న ఆవిష్కరణలు, ఆలోచనలకు ప్రతిరూపంగా నిలిచే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.స్నేహలత, కన్వీనర్ ఆర్.భాస్కర్ రెడ్డి, కో-కన్వీనర్ డాక్టర్ జె.వెంకటేశునాయక్, స్టూడెంట్ కన్వీనర్ పి.నీరజ, స్టూడెంట్ కో-కన్వీనర్ ఎల్. శ్రీ లేఖ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి నిత్యావసర సరుకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి పద్మావతిపురంలోని పాస్ మనో వికాస్ కేంద్రానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ఆశ్రమ సిబ్బందికి అందజేసి తన దాతత్వాన్ని చాటుకున్నారు శెట్టిపల్లి గ్రామానికి చెందిన కాళహస్తి ధనంజయ. తన జన్మదిన సందర్భంగా సంబరాలకు దూరంగా ఉండి అనాథలకు తమవంతు సాయం అందించాలన్న ఉద్దేశంతో పాస్ మనోవికాస్ కేంద్రంలోని వందమంది అభాగ్యులకు నెలకు సరిపడా నిత్యావసర సరకులను అందించారు. జన్మదిన వేడుకల నిర్వహణకు ఖర్చు చేసే డబ్బును అనాథాశ్రమాలకు, లేని వాళ్లను గుర్తించి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ధనంజయ కుటుంబ సభ్యులు, శెట్టిపల్లి గ్రామం వార్డు మెంబర్ రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శభాష్..'ఉక్కు'మహిళ..!

- అగ్ని కొలిమితో అలుపెరగని పోరాటం
- ఇనుప సామగ్రి తయారీతో జీవనోపాధి
- మధ్యప్రదేశ్ నుంచి పిచ్చాటూరుకు వలసజీవులు
- ప్రభుత్వం ఆదుకోవాలని ఎదురుచూపులు

'కోటి విద్యలు..కూటి కొరకే' అన్నట్లు వారికి తెలిసిన విద్య కేవలం ఉక్కుకు ప్రాణం పోయడం.. ఆ విద్యతోనే ఉక్కుతో వివిధ రకాల వస్తువులకు జీవం పోస్తూ గ్రామీణులకు తక్కువ ధరలకు విక్రయిస్తూ తమ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు ఆ మహిళలు. మగవారికి తామేమీ తీసిపోమంటూ కుటుంబానికి అండగా నిలుస్తున్నారు. మధ్యప్రదేశ్ నుంచి పొట్టను చేతపట్టుకుని ఏటా పిచ్చాటూరు ప్రాంతానికి వలస వస్తూ మండుటెండలోనూ అగ్ని కొలిమిలో మగవారితో సమానంగా పనులు చేస్తూ తమ పిల్లల జీవనోభివృద్ధికి సహకారం అందిస్తున్న మహిళలు శభాష్ అనిపించుకుంటున్నారు.

ప్రజాశక్తి-పిచ్చాటూరు

తిరుపతి జిల్లా పిచ్చాటూరు మండల కేంద్రంలోని సాయిబాబా గుడికి ఎదురుగా ఉన్న రోడ్డుపక్కనే

మధ్యప్రదేశ్‌కు చెందిన 30 కుటుంబాలు పిల్లలతోపాటు సుమారు 50 మందికి పైగా ఏటా తమ బతుకు జీవనం కోసం వందల కిలోమీటర్ల దూరం దాటుకొని వలస వస్తుంటారు. ఈక్రమంలోనే గత కొన్నిరోజుల క్రితం వలస వచ్చిన వీరు ఆలయానికి ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో గుడారాలు ఏర్పాటు చేసుకుని తమ కష్టాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. ఉక్కును కొనుగోలు చేసుకుని ఇనుప సామాన్లను తయారు చేస్తున్నారు. మగవారు బొగ్గులు వేసి కొలిమిలో ఇనుము కాల్చడం.. గడ్డపార, పార, కత్తులు, గొడ్డళ్లు వంటి వస్తువల తయారీకి అనుగుణంగా చేపడుతున్నారు. అయితే ఇందులో వారికి ప్రధాన పాత్రగా మహిళలు చేదోడుగా ఉండటం గమనార్హం. ఈ వస్తువులను తయారు చేసేందుకు బొగ్గును కాల్చేందుకు గాలి కోసం యంత్రాన్ని తిప్పుతుంటే మహిళలు సంపిటితో తమ శక్తిసామర్థ్యాలతో కొడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తున్నారు. సూర్యుడు భగభగమంటూ మండే ఎండలోనూ తమ పిల్లల కడుపు నింపడానికి తమ కష్టం సాధారణమేనని.. పిల్లల ఆకలి తీర్చడమే తమ కర్తవ్యమని చెబుతున్నారు. ఇలాంటి మహిళలు లక్షల్లో ఉన్నారంటే అతిశయోక్తి కాదు. దేశంలో అనేక పార్టీలు ఉద్యమాలు, ధర్నాలు చేస్తున్నప్పటికీ ప్రజలు జీవన పోరాటం కోసం కేంద్ర ప్రభుత్వం ఉపాధి కల్పించలేకపోవడం దారుణం. ఉపాధి కరువై రాష్ట్రాలు వదిలి మరొక రాష్ట్రానికి వలస వెళ్లి బతుకు జీవనం చేస్తున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన తమకు ఇనుముతో కత్తులు, గొడ్డళ్లు మొదలగు వస్తువులను తయారు చేస్తున్నామని..అయితే కొనుగోలుదారులు మాత్రం అంతంతం మాత్రమే ఉన్నారన్నారు. ధరలు లేకుండా తీవ్రంగా నష్టపోతూ రాత్రుల్లో రోడ్డు పక్కనే చిన్న పిల్లలతో పాటు ప్రమాదకర జీవనం సాగిస్తున్నామని తమను ప్రభుత్వం ఆదుకొని జీవనాధారం కోసం సాయం అందించాలని వారు కోరుతున్నారు. అధికారులు.. ప్రజాప్రతినిధులు స్పందిస్తారని వేడుకొంటున్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-సత్యవేడు: మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని సీడీపీవో దేవకుమారి అన్నారు. సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2015 నుంచి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ చెందిన విశ్రాంతి అంగన్వాడీ కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా సీడీపీవో దేవకుమారి మాట్లాడుతూ కార్మిక ఉద్యమం నుంచి మహిళ దినోత్సవం పుట్టిందని.. పురుషులతో సమానంగా వేతనం, ఎనిమిది గంటల పని వంటి డిమాండ్లపై వంద సంవత్సరాల క్రితమే మహిళా శ్రామిక జీవులు పోరాటం చేశారన్నారు. ఆడపిల్లల పెంపకం విషయంలో తండ్రి కంటే తల్లులదే అత్యధిక బాధ్యతన్నారు. ఆడపిల్లలు రక్తహీనతకు గురికాకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళలు ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక తదితర రంగాల్లో ముందంజలో ఉన్నారన్నారు. అనంతరం ఐసీడీఎస్ అధికారిణి దేవకుమారి, సూపర్‌వైజర్లు శ్రీదేవి, సంధ్య, జ్యోతి, యమున తదితరులను అంగన్వాడీ కార్యకర్తలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

దొరవారిసత్రం: దొరవారిసత్రం పోలీస్ స్టేషన్లో గురువారం మహిళా దినోత్సవం సీఐ సోమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మంది మహిళా పోలీసులకు శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దొరవారిసత్రం ఎస్సై తిరుమల రావు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, కానిస్టేబుల నాగార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ సమ్మిట్‌లో మంత్రి సాధించిందేంటీ..?

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విశాఖలో జరిగిన పారిశ్రామిక సమ్మిట్‌లో పర్యాటక శాఖలో ఏమి సాధించారో ఆ శాఖ మంత్రి ఆర్‌కే రోజా చెప్పాలని నగరి టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ డిమాండ్ చేశారు. గురువారం పుత్తూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ సమ్మిట్‌లో 375 ఒప్పందాలు జరిగాయని, 13 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామని వైసీపీ నాయకులు గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఏపీలో జగన్ పాలన చూసి పారిశ్రామిక వేత్తలు ఇతర రాష్ట్రాలకు పారిపోతున్నారని ఆరోపించారు. గతంలో చంద్రబాబునాయుడు పాలనలో రిలయన్స్, కియా, సెల్కాన్, డిక్సన్ వంటి పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టించి పారిశ్రామికాభివృద్ధితో పాటు ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి వేధింపులకు ఉన్న కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లిపోయాయని పేర్కొన్నారు. నగరి యువగళానికి కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి జనం వచ్చారని మంత్రి రోజా చెప్పడం హాస్యాస్పదమన్నారు. మంత్రిగా రోజా కార్యక్రమాలకు అధికారులు, పోలీసులు తప్ప సొంత పార్టీ కార్యకర్తలు సైతం రావడం లేదన్నారు. మంత్రిగా నగరికి ఏమి చేశారో ప్రజలకు చె ప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెబుతారని తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య, జిల్లా బీసీ సెల్ అధ్యకులు షణ్ముగ రెడ్డి, పట్టణ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్యులు జీవరత్నం నాయుడు, రవికుమార్, బాలాజీ, నాయకులు కరుణాయాదవ్, ఎస్సీ సెల్ వెంకటేష్, మహేష్, మైనారిటీ సెల్ హామీద్, ముర్, గజపతి, పార్థిబన్ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మాధవీలత, డాక్టర్ పి.వి.దివాకర్ ఆధ్వర్యంలో మండల వైసీపీ ఎస్సీసెల్ కన్వీనర్ గెడితొట్టి గురవయ్య సహకారంతో గురువారం 70 మంది గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి గర్భిణులు వస్తున్నందున భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా దాత గురవయ్య మాట్లాడుతూ శుక్రవారం సైతం 70 మందికి భోజన ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. సూపర్వైజర్ సుబ్రహ్మణ్యం, పద్మ కుమారి, సిబ్బంది పద్మశ్రీ, చెల్సియా, మీనాక్షి, ఏఎన్ఎంలు రత్నమ్మ, ఆశ కార్యకర్తలు, సేవ్ ద చిల్డ్రన్ ప్రతినిధులు మునెమ్మ, గీత, మునివేలు పాల్గొన్నారు.

గూడూరు రూరల్: గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వి.యస్.ఆర్ స్కూల్ కరస్పాండెంట్ నందిమండలం బాలకృష్ణంరాజు దాతత్వంతో గురువారం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణులకు భోజనాలు పంపిణీ చేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణారావు, జేవీవీ ఉపాధ్యక్షులు చెంచునారాయణ, రామమోహన్, ప్రభాకర్, కటకం శీను, గుర్రం విజయ్ బాబు, మస్తాన్, విజయ్, విష్ణు, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

25న బియ్యం వేలం

తిరుపతి సిటీ : తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు హుండి ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన బియ్యంను మార్చి 25వ తేదీన టెండర్ కం వేలం వేయనున్నారు. ఇందులో మిక్స్‌డ్ బియ్యం 11,640 కేజీలు ఉంచనున్నారు. ఆసక్తి గలవారు మార్చి 25వ తేదీలోపు కార్యనిర్వహణాధికారి, టీటీడీ పేరిట రూ.2,500 డిడి తీసి సీల్డ్ టెండర్‌తోపాటు తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం, జనరల్ మేనేజర్(వేలం) కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. వివరాలకు తిరుపతిలోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429, నంబర్లలో కార్యాలయం వేళల్లో సంప్రదించాలని కోరారు.

కిడ్నీ రోగులకు ఉచితంగా డయాలసిస్

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: స్విమ్స్ నెఫ్రాలజి విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డైరెక్టరు డాక్టరు బి.వెంగమ్మ మాట్లాడుతూ స్విమ్స్‌లో చిన్నపిల్లలకు ఈ పెరిటోనియల్ డయాలసిస్‌ను రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఉచితంగా డయాలసిస్ బ్యాగ్ అందిస్తున్నారని, ప్రతి ఏడాది మార్చి 2వ గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. పెరిటోనియల్ డయాలసిస్ చేసుకునేవారు మంచి ప్రొటీన్లు, విటమిన్లు, కార్బొహైడ్రేట్లతో కూడిన ఆహారం తీసుకుంటూ, తక్కువ పరిణామంలో ఉప్పును తీసుకోవాలని సూచించారు. డాక్టర్ల సూచన మేరకు తగిన మోతాదులో మందులు వాడాలన్నారు. వేసవి కాలంలో మంచినీటిని ఎక్కువ తాగాలని, హైపర్‌టెన్షన్, బ్లడ్‌షుగర్‌ను అదుపులో ఉంచుకోవాలన్నారు. వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ, మంచి పర్యావరణంలో పరిశుభ్రమైన గాలిని శ్వాసించాలని సూచించారు. డాక్టరు అల్లాడి మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కొత్త అంశాలను నేర్చుకుని ఆచరించడం ద్వారా అందరం ఆరోగ్యంగా జీవించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టరు శివకుమార్, ఎంఎస్‌డబ్ల్యు ప్రసాద్ పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' విజయవంతం చేద్దాం..!



ప్రజాశక్తి-రేణిగుంట: 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని విజయంతం చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం రేణిగుంట వైసీపీ కార్యాలయంలో మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ మార్చి 18 నుంచి నిర్వహించ తలపెట్టిన 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. రేణిగుంట పట్టణంలో నీటికొరత లేకుండా రూ.12 కోట్ల వ్యయంతో తెలుగుగంగ రెండో పైప్‌లైన్ తీసుకొచ్చామన్నారు. రాణిగుంట అభివద్ధి కోసం తుడా సహకారంతో మాట్లాడి రూ.3 కోట్ల వ్యయంతో సుందరీకరణ పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. జగనన్న అమలు చేస్తున్న అభివద్ధి పనులను వివరించాలన్నారు. అలాగే దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి సుమారు 6 లక్షల మందికి పైగా నిరుద్యోగాలను కల్పించారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్య, గిరిధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు సుజాత, భారతమ్మ, సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ ఇర్ఫాన్, జిల్లా వన్నెరెడ్డి సంఘం అధ్యక్షులు తిరుమలరెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రభాకర్, సింగిల్ విండో ఛైర్మన్ గణేష్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ సుభన్‌రాజా, వార్డుమెంబర్ మొహమ్మద్ రసూల్, మైనారిటీ అధ్యక్షులు ఖదీర్, అమాన్ ఉల్ల, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో 'న్యాక్ పీర్' పర్యటన పూర్తి

ప్రజాశక్తి-క్యాంపస్: రాయలసీమకే తలమానికమైన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని ఈ నెల 7, 8, 9 తేదీల్లో న్యాక్ పీర్ టీమ్ సందర్శించింది. తొలి రోజు వి సి , రిజిస్ట్రార్, శాఖాధిపతులు , బీవోఎస్‌లతో వేర్వేరుగా సమావేశాలు నిర్వహించారు. మూడు బందాలుగా వివిధ శాఖలను సందర్శించారు. రెండోరోజు పరిశోధన, అవస్థాపన సౌకర్యాలతో పాటు హెల్త్ సెంటర్ , వ్యాయామ విభాగాలను పరిపూర్ణంగా తిలకించారు. పరిపాలన భవనంలోని వివిధ కార్యాలయాలను నేరుగా పరీక్ష చేశారు. వసతి గృహాలు, మెస్ మొదలైన వాటిని తనిఖీ చేశారు. మూడోరోజు వివిధ శాఖల పనితీరుపై బందం చర్చలు అనంతరం నివేదికను సిద్ధం చేసి సీల్ చేసిన కవర్ ను ఉపకులపతి వారికి అందజేశారు. మూడురోజుల పర్యటనతో క్యాంపస్ సందడిగా కనిపించింది.

దివ్యాంగుల చట్టం అమలు చేయాలి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): దివ్యాంగుల చట్టం 2016ను అమలు చేయాలని పీడబ్ల్యుడీ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మురళి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఓ ప్రైవేటు లాడ్జిలో ఏర్పాటుచేసిన సమావేశంలో పీడబ్ల్యుడి రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని, దివ్యాంగుల పెళ్లి ప్రోత్సాహకంగా రూ.3 లక్షలు ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో పని దినం కల్పించాలని, కుల మతాలకు అతీతంగా దివ్యాంగులకు న్యాయం చేయాలని కోరారు. సుబ్రమణ్యం, రామరాజు పాల్గొన్నారు.

రూ.2.52 లక్షల గంజాయి స్వాధీనం

ఆరుగురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలో 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఆరుగురిని అరెస్టు చేశామని.. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ రామరాజు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. పుత్తూరు స్వర్ణ హౌసింగ్ కాలనీ సమీపంలోని చెట్లపొదల్లో గంజాయి ఉన్నట్లు రహస్య సమాచారం మేరకు పుత్తూరు సీఐ లక్ష్మీ నారాయణ, తహశీల్దారు రోశయ్య ఆధ్వర్యంలో సోదాలు చేపట్టారు. ఈ సమయంలో ఎనిమిది మందిని గుర్తించారు. ఇందులో ఇద్దరు పరారయ్యారు. మిగిలిన 6 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 21 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.2.50 లక్షలు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. పుత్తూరు పట్టణానికి చెందిన కాసిం మస్తాన్, తిరువళ్లూరు సందీప్ కుమార్, శరవణ, హరికష్ణ, నాగలాపురానికి చెందిన అత్తికాయల విజయభాస్కర్, నెల్లూరుకు చెందిన కన్నా యూకేష్ లను అరెస్టు చేశారు. మోనిష్, బాలు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచినట్లు వివరించారు. కార్యక్రమంలో సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సైలు పాల్గొన్నారు.

అప్పుల బాధతో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట పట్టణంలోని పోలీస్ లైన్ వీధిలో బుధవారం అర్ధరాత్రి కరకంబాడికి చెందిన వెంకటేష్(46) ఆటోలోనే ఉరివేసుకొని మతిచెందాడు. తారకరామనగర్‌లో కాపురం ఉంటున్న వెంకటేష్ తిరుపతిలోని సొంత ఇంటిని అమ్మి కరకంబాడి పంచాయతీ తారకరామనగర్‌లోని ఓ అద్దెఇంట్లో కాపురం ఉంటున్నారు. మద్యం తాగి ఆటోలోనే మెడకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని రేణిగుంట పోలీసులు తెలిపారు.

మోసగాడు మీర్ అరెస్టు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతి విద్యానగర్‌కు చెందిన వై.ప్రణీత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుచానూరు పోలీసులు కొర్లగుంటకు చెందిన సయ్యద్ మీర్‌ను అదుపులోకి తీసుకుని, రిమాడుకు తరలించారు. సయ్యద్ మీర్ తిరుపతిలో మీర్ టీవి అనే పేరుతో ఎటువంటి రిజిస్ట్రేషన్‌లేని యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించి, ప్రభుత్వ పెద్దల ఆదేశాల మేరకు ప్రారంభించామని చెప్పుకుంటూ దందాలు, మోసాలకు పాల్పడుతున్నాడు. అందులో ఎమ్‌డిగా పని చేస్తున్న వై.ప్రణీత్ తన ఉద్యోగాన్ని వదిలేయడంతో తనకు రావాల్సిన కాంట్రాక్టు డబ్బులపై ఇరువురి మధ్య వాదోపవాదాలు జరిగాయి. అదే సమయంలో సయ్యద్‌మీర్ అనే వ్యక్తి ప్రణీత్‌ను కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీనిపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుచానూరు పోలీసులు విచారణ జరిపి, సయ్యద్‌మీర్‌ను అదుపులోకి తీసుకుని, రిమాండుకు తరలించారు.

కాలువ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సప్తగిరి కాలనీలో రూ.1.45 కోట్లతో ఒరవ కాలువ నిర్మాణానికి గురువారం సప్తగిరి కాలనీ పంచాయతీ వైసీపీ ఇన్‌ఛార్జి వసంత అశోక్ కుమార్‌రెడ్డి, సర్పంచ్ కేఎస్ నాగభూషణమ్మ, రణధీరపురం గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జి పీఎం లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో భూమిపూజ చేసి ఒరవ కాలువ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గత 38 ఏళ్లుగా ఈ ఒరవ కాలువ లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడ్డారని, గత ప్రభుత్వాలకు ఈ సమస్యను విన్నవించినా పట్టించుకోలేదన్నారు. చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిరుపతి రూరల్ మండలం ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సహకారంతో తుడా, మండల, గడపగడపకు నిధులతో రూ.1.35 కోట్లతో ఒరవకాలువ, రూ.10 లక్షలతో 250 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం చేస్తున్నామన్నారు. దాదాపు 38 ఏళ్ల ప్రజల కల ఎమ్మెల్యే, ఎంపీపీల సహకారంతో నెరవేరిందన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యురాలు దీపశ్రీ, తిరుచానూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాషా, వార్డు మెంబర్లు మురళీ, మురగ, భాస్కర్ రెడ్డి, మల్లెల నాగరాజు, ఎంపీటీసీ లక్ష్మయ్య, ఆవుల సురేష్ యాదవ్, శ్రీశ్రీనివాస హైస్కూల్ అధినేత సుబ్రహ్మణ్యంరాజు, వైసీపీ నాయకులు సురేంద్ర, భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దావా నోటీసు

గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో.

OS 248/2020

ఆలూరు అశోక్ కూమార్ ....వాది

VS

రేనాటి వెంకట నారాయణ ....ప్రతివాది

<u>రేనాటి వెంకటనారాయణ అనువారికి</u>

పై నెంబరు లో అడుమానం బాకీ రాబట్టు కొనుటకు గాను వాది నీపై దావా తెచ్చియున్నందున, మీకు ఆక్షేపణలున్న యెడల తేది 21.03.2023 ఉ 10.30 గం॥పై కోర్టులో హాజరై తెలుపుకోవలసినది లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

A.రాజమాణిక్యం B.com., BL,
వాది అడ్వకేట్

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: PUTTUR
C.M.A.NO. 11 /2022

BETWEEN:
1. P. Nagabhushanamma,
2. P.Subbarathnamma,
3. P. Balakrishna,
4. P. Lokeswari. ...Appellants

AND

1. P. Murali
2. P. Santhi .....Respondents

NOTICE TO RESPONDENT NO:1

P. Murali, S/o Late Palem Subramanyam,
Door No.3-58, Kavali Street,
Vadamalapeta Village & Post,
Vadamalapeta Mandal, Tirupati District, A.P.

The appellants herein filed above Civil Miscellaneous Appeal against you and another and the same is posted for your appearance before the above said Hon'ble Court on 03.04.2023 in person or through your advocate at about 10.30 am and file your objection if any, otherwise the matter will be decided Ex-Parte.

Date of hearing : 03/04/2023.

Sri. G. THIRUMALAI, B.A., LL.M,
Sri. K. RAJESH, B.Com., LL.M,
Sri. N. RAMAMOORTHI, B.Com, LL.B.,
Sri. A. GOWTHAM, B.Com., LL.B.,
Sri. MADHAN, B.E., LL.B.,
ADVOCATE, PUTTUR.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT CHITTOOR
ARC. NO. 89 of 2022

BETWEEN:
M/s Shriram Raghavendra Chits Pvt. Ltd., Tirupati Branch Rep.by its Jr. Manager/ Foreman, ...Disputant

Vs.

D.Venkata Ramana & Others ...Opponents

NOTICE TO ALL OPPONENTS

Opponent:-1. Sri. D. Venkata Ramana S/o.D.Subbana, Hindu aged 51 Years, Residing at D.No.5-52, Balakrishna Puram, Mangalam Tirupati. Cell: 9640616825 **Office:** Head Constable-2223, Yerpedu P.S., Yerpedu Mandalm, Tirupati (Dis).

Opponent:-2. Sri. D.Ramkrishna S/o.D.Subbana, Hindu aged 46 Years, Residing at D.No.5-52, Balakrishna Puram, Mangalam Tirupati. **Office:** Head Constable - 2574605 (SPF), Tirupati (Dis). Cell: 9491772131.

Opponent:- 3. Sri. D.Nagabhushanam S/o.D.Muneiah, Hindu aged 50 Years, Residing at D.No.20-3-110/4, Yarramitta, Tirupati Urban, Tirupati (Dis). Office: Head Constable-2200, Tirumala Triffic, Tirupati (Dis). Cell: 9866964043.

Opponent:- 4. Sri.M. Harinatha Raju S/o.M.Krishna Murthy Raju, Hindu aged 50 Years, Residing at D.No. 18-1-66-L1, Yasodha Nagar, Tirupati (Dis). **Office:** Head Constable-541, Tirupathi (RPF), Tirupati (Dis). Cell: 9440755983.

Please take notice that above Dispute is posted to 14.03.2023 for your appearance before the above said Honourable Deputy Registrar of Chits, Chittoor, at 10.30 AM. either in person or through an advocate and raise your objections. if any failing which the case will be decided in your absence as exparte. Hearing Date: 14-03-2023

M.SIVAGOPAL REDDY,
ADVOCATE, **Cell: 99484 91541**